క్లుప్తంగా

ప్రారంభమైన అంకాలమ్మ తిరుణాల


పూజలందుకుంటున్న అంకాలమ్మతల్లి అమ్మవారు

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మ గూడూరులో వెలసిన అంకాలమ్మ తిరుణాల ఆదివారం ప్రారంభమైనట్లు ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ తిరుణాల మొదటి వారం పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామాల సుభిక్షం కోసం, అలాగే తిరుణాల ప్రారంభ సూచికంగా గ్రామం చుట్టూ సిరిబండిని తిప్పారు. మే 8వ తేదీన చివరివారం ఆచారం ప్రకారం కత్తికి అమ్మవారికి కళ్యాణం నిర్వహించి అనంతరం కంకణం విప్పుతారు. దీంతో తిరుణాల ముగుస్తుందని ఆయన తెలిపారు.

నేడు బోనాలలో ప్రచారం

లింగాల : లింగాల మండలం బోనాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ వైఎస్ అభిషేక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అన్నదానం

పులివెందుల టౌన్: స్థానిక ముద్దనూరు రోడ్డులోని దివ్యాంగుల భవనంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొండూరు మండలం సంతకొవ్వూరు గ్రామానికి చెందిన రమణ కుమారుడు చరణ్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డి, యూసీఐఎల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సుగుణాధర్‌రెడ్డి, జేఏస్టీయూ అధ్యాపకులు నిరంజన్‌రెడ్డి, చెన్నకేశవ, చరణ్‌మిత్ర బృందం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

పెండ్లిమర్రి: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. నందిమండలం గ్రామంలో ఎమ్మెల్యే కుమార్తె రమత్యారెడ్డి, అల్లుడు విజయభాస్కర్‌రెడ్డి, తమ్ముని కుమారుడు కృష్ణ సాయిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాలు ప్రతి గడప చేరాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాలన్నారు.

వేముల తళతళ

మొండి గోడల ఇళ్లు.. బీటలు వారిన చేళ్లు.. వెరసి ఊళ్లు బోసి పోయి కనిపించేవి.
తాగునీటికి ఇక్కట్లు..
పంట సాగు చేద్దామంటే బోరు పలకదు.. అరకొర సాగు చేసినా ఎరువులకూ బరువు పడాల్సిందే.
ఇదంతా గతం..
ఇప్పుడంతా సంక్షేమం..
అభివృద్ధిమయం.. పక్కా ఇళ్లు వచ్చాయి. ఎత్తిపోతల పథకాలతో బోర్లు పలకరిస్తున్నాయి. పంట సాగు చేస్తే ఊర్లోనే నాణ్యమైన ఎరువులు..విత్తనాలు లభిస్తున్నాయి. పంట చేను నుంచి ఇంటి దాకా రోడ్లు దర్శనమిస్తున్నాయి.
ఇంటింటా సంక్షేమంతో...
ఊరంతా అభివృద్ధితో పల్లెలు చిక్కగా నవ్వుతున్నాయి.
ఏంచక్కా మురిసిపోతున్నాయి



వేములలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్


వేల్పులలో ఆధునీకరించిన పాఠశాల


రైతు భరోసా కేంద్రం

వేముల: పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో 16 పంచాయతీలున్నాయి. గత ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు వేగంగా జరిగాయి. ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నినాదంతో ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది.

గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే ...

పాలన సౌలభ్యం కోసం గ్రామీణ ప్రాంతవాసులు మండల కేంద్రానికి వెళ్లకుండా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 9 సచివాలయాలను రూ.306కోట్లతో నిర్మించారు. ఈ వ్యవస్థకు అనుసంధానంగా వలంటీర్లను ఏర్పాటు చేసి అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చేసింది. ప్రతి పథకం సచివాలయం ద్వారా ప్రజలకు చేరువచేసింది.

రైతుల సంక్షేమం కోసం..

గ్రామీణ ప్రాంత రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండల వ్యాప్తంగా 1.74కోట్లతో రైతు భరోసా కేంద్రాలను నిర్మించింది. ఆయా సీజన్‌లలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందజేసింది.విత్తనాల కోసం రైతులు బారులు తీరి నిలబడి పరిస్థితి లేకుండా చేసింది. ఆర్‌బీకేల ద్వారా రైతుల చెంతకే విత్తనాలను, ఎరువులను తీసుకొచ్చింది. రైతులు సాగుచేసిన పంటలకు ఈక్రాప్ నమోదు చేయడంతో పాటు పంటల సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రైతులకు మేలు జరిగింది.

తక్షణ వైద్య సేవలు అందేలా..

గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అత్యవసర సమయాల్లో వైద్యసేవలు అందించేందుకు విలేజ్ క్లీనిక్‌లను తీసుకొచ్చింది. మండలంలోని నాలుగు విలేజ్ క్లీనిక్‌లను రూ.70లక్షలతో నిర్మించారు. మండల కేంద్రమైన వేములలో రూ.1.07కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. అత్యవసరంగా రోగులకు వైద్య చికిత్సలు అందించేందుకు విలేజ్ క్లీనిక్‌లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

మండలంలో అభివృద్ధి పనుల తీరు ఇలా..

మండలంలోని అన్ని పంచాయితీలలో అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. వేములలో రూ.40లక్షలతో బల్క్ మిల్క్ సెంటర్ నిర్మించారు. మండల వ్యాప్తంగా పాలను సేకరించి ఇక్కడ నిల్వ చేస్తారు. వేములలో రూ.1.98కోట్లతో మోడల్ పోలీస్‌స్టేషన్‌ను నిర్మించారు. అంతేకాక రూ.1.75కోట్లతో జూనియర్ కళాశాల అదనపు తరగతుల గదులను చేపట్టి పూర్తి చేశారు. గుట్టపైన రూ.1.50కోట్లతో టీటీడీ కళ్యాణ మండలం నిర్మించారు. అలాగే గుట్టపైన రూ.90లక్షలతో సీసీరోడ్లు నిర్మించారు. మండలంలోని గ్రామాల్లో 22కిలో మీటర్ల మేర రూ.14.16కోట్లతో సీసీరోడ్లను నిర్మించారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్మశాన వాటికలు, దేవాలయాలకు స్థలాల పరిరక్షణ కోసం 5595 మీటర్ల మేర రూ.6.71కోట్లతో ప్రహరీ గోడలను నిర్మించారు. రైతులు తమ పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా పెర్నపాడు గ్రామంలో కోటి రూపాయలతో గోడౌన్‌ను నిర్మించారు. అలాగే పెర్నపాడు గ్రామంలో రూ.58లక్షలతోనూ, భూమయ్యగారిపల్లెలో రూ.1.58కోట్లతోనూ, రాచకుంటపల్లెలో రూ.99లక్షలతోనూ, పెద్దజూటూరులో రూ.30లక్షలతో, కొట్రెడ్డిపల్లెలో రూ.60లక్షలు, నారేపల్లిలో రూ.20లక్షలతో, వేల్పుల, బెస్తవారిపల్లె గ్రామాల్లో రూ.1.73కోట్లతోనూ, ఎద్దులయేనిలో రూ.39లక్షలతోనూ, చాగలేరు రూ.63లక్షలతో అండర్ డ్రైనేజీ నిర్మించారు. అంతేకాక రూ.10కోట్లతో గ్రామంలోని పొలాల మధ్య మట్టిరోడ్లను నిర్మించారు. వేముల, గొల్లలగూడూరు గ్రామాల్లో రూ.10కోట్లతో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన గదులను నిర్మించారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు పూర్తి చేయడం ద్వారా మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.


పొలాల మధ్య నిర్మించిన మట్టిరోడ్డు

రూ.15కోట్లతో గ్రామాల మధ్య లింకురోడ్లు


గోటూరు- పెర్నపాడు మధ్య నిర్మించిన రోడ్డు

మండలంలోని గ్రామాలను, మండలాలను కలుపుతూ బీటీ రోట్లను నిర్మించారు. రూ.15 కోట్ల నిధులతో గ్రామాల మధ్య బీటీ రోడ్లు రూపుదిద్దుకున్నాయి. పెర్నపాడు–గోటూరు, పెండ్లూరు- అలవలపాడు, చాగలేరు–దుగ్గన్నగారిపల్లె, వేముల- మీదిపెంట్ల - కోట,వేల్పుల- సిద్దంరెడ్డిపల్లె, వేముల- రంగోరిపల్లె గ్రామాల మధ్య బీటీరోడ్లు పూర్తి అయ్యాయి. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామాల మధ్య దూరం తగ్గిపోయింది. లింకురోడ్ల నిర్మాణంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెరువులకు నీళ్లు.. ఫుల్లు


లింగాల కుడికాలువ ద్వారా నీటితో నింపిన వేములలోని కొత్త చెరువు

పీబీసీ లింగాల కుడికాలువల ద్వారా మండలంలోని చెరువులను నీటితో నింపుతున్నారు. లింగాల కుడికాలువ ద్వారా వేములలోని కొత్తచెరువు, పాత చెరువు పీబీసీ కాలువ ద్వారా పెండ్లూరు చెరువును కృష్ణాజలాలతో నింపుతున్నారు. దీంతో వ్యవసాయ బోర్లలో భూగర్భజలాలు పెరిగాయి. ఫలితంగా రైతులు పంటలు సాగు చేసుకుని సకాలంలో నీటి తడులు అందిస్తూ దిగుబడులు పొందుతున్నారు.


మోడల్ పోలీస్ స్టేషన్



వేల్పులలోని సచివాలయం

యురేనియం ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలకు సీబీఆర్ నుంచి నీటిని తరలించి సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. ఈ గ్రామాల పరిధిలోని 10వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ద్వారా వ్యవసాయ పంటలు సాగుచేసుకునేందుకు సీబీఆర్ నీటిని అందించనున్నారు. ఇందుకోసం గిడ్డంగివారిపల్లె వద్ద 1.5టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 60శాతం మేర పనులు పూర్తి అయ్యాయి. రిజర్వాయర్ నిర్మాణంతో పాటు మైక్రో ఇరిగేషన్‌కు

యురేనియం గ్రామాలకు చిత్రావతి నీరు

రూ.1112కోట్లు నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం రిజర్వాయర్, 48కిలో మీటర్ల పైపులైన్ నిర్మాణానికి రూ.850కోట్లు కేటాయించారు. రిజర్వాయర్ నిర్మాణానికి రూ.200కోట్లు, పైపులైన్ నిర్మాణానికి రూ.650కోట్లతో పనులు జరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే యురేనియం గ్రామాల రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.


నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్


ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించేందుకు ఏర్పాటు చేస్తున్న పైపులైను

15వేల ఎకరాల ఆయకట్టు ...

పులివెందుల బ్రాంచ్ కెనాల్ కింద 15వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నారు. ఇందుకోసం రూ.54కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి. అలవలపాడు వద్ద జీఎన్ఎస్ కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా పీబీసీ కాలువ 56వ మైలురాయి వద్ద నీటిని ఎత్తిపోస్తున్నారు. అలాగే అక్కడి నుంచి వేంపల్లె వరకు ఉన్న పీబీసీ కాలువను ఆధునీకరించనున్నారు. దీనిద్వారా వేముల, వేంపల్లె మండలాల్లోని 15వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేలా చర్యలు తీసుకున్నారు.

వాగులు, వంకలకు కల్వర్ట్ నిర్మాణం

మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని వాగులు, వంకలను దాటుకొని వెళ్లేందుకు వీలుగా రూ.9.60కోట్లతో కల్వర్ట్‌లను నిర్మించారు. వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగి ప్రవహించే సమయంలో వెళ్లాలంటే గ్రామస్తులు ఇబ్బంది పడేవారు. పంట ఉత్పత్తులను సైతం తెచ్చుకునేందుకు వీలులేక రైతులు అవస్థలు పడేవారు. అవసరమైన చోట వాగులకు, వంకలకు కల్వర్ట్ నిర్మించడం వల్ల ఇబ్బందులు తొలగిపోయాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


వాగుకు నిర్మించిన కల్వర్ట్


వై.ఎస్.భారతి రెడ్డికి దిష్టి తీసి ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు


వృద్ధురాలితో మాట్లాడుతున్న వై.ఎస్.భారతి రెడ్డి


నాంచారమ్మ ఆలయంలో పూజల్లో వై.ఎస్.భారతి రెడ్డి

ఆత్మీయ పలకరింపు

తొండూరు మండలం ఇనగలూరులో వైఎస్ భారతి రెడ్డి నిర్వహించిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. హారతి ఇస్తూ ఘన స్వాగతం పలికారు. వైఎస్ భారతి ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. -పులివెందుల/తొండూరు


ఇనగలూరులో జన సందోహం మధ్య ప్రచారం

సండే సందడి


నృత్య ప్రదర్శనలో చిన్నారులు

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణంలోని వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ధర్మవరం గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ గ్రహీత మానస నృత్యకళాకేంద్రం శిష్య బృందంచే శాస్త్రీయ, వెస్టర్న్ నృత్యప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ కుర్చీని మడత పెట్టి, పల్సర్ బైకు, డీజేదిల్లు తదితర పాటలకు చిన్నారులు లయబద్ధంగా నృత్యం చేసి ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. మాస్టర్ మానస, పరిపాలన అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరాయి. మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, వైస్ చైర్మెన్ హాఫీజ్‌ల ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ పార్టీ గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో బషిరూన్, ఖైరూన్, హుస్సేన్‌బీ, రమీజ, అలియా, ఖాదర్‌వలి, జనాభి, దస్తగిరమ్మ, ఫర్‌దోజ్, దిల్షద్, గంగాదేవి, మస్తానీ, రహమత్‌బీ, బీబీ, రిహాన్, యాస్మిన్, తదితరులున్నారు.


పార్టీలో చేరిన వారితో మున్సిపల్ చైర్మన్ తదితరులు

జన సంక్షేమమే జగన్ లక్ష్యం

చక్రాయపేట:ప్రజలంటే జగనన్నకు ఎంత ప్రేమ ఉందో మేనిఫెస్టో చూస్తేనే మనకు అర్థం అవుతుందని మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తనయుడు వైఎస్ రాహుల్ రెడ్డితో కలి గడ్డంవారిపల్లె పంచాయతీలోని బయమ్మగారిపల్లె,మూలపల్లె,గడ్డంవారిపల్లె, మద్దిక వాండ్లపల్లె,గొంది, బీసీ కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో వల్ల ఎంత మేలు చేకూరుతుందో ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి జగనన్న, అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి,ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్ శోభా సురేష్ కుమార్ రెడ్డి,ఎంపీటీసీ వర్ధనా కిరణ్ కుమార్ రెడ్డి,యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి,మాజీ సర్పంచ్ రాజేంద్ర రెడ్డి, నాయకులు,బాబురెడ్డి,రమణారెడ్డి,చెన్నారెడ్డి,రంగారెడ్డి,రామాంజులరెడ్డి,చిన్నపరెడ్డి,సుధాకరరెడ్డి,రాఘవరెడ్డి,హరినాథరెడ్డి,వాసు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలి

పులివెందుల రూరల్: వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి వచ్చిన వైఎస్సార్సీపీ నాయకులు శెట్టిబత్తుల రాజబాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని మెయిన్‌రోడ్డులో మున్సిపల్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో పంచుతూ ప్రచారం నిర్వహించారు. పూలఅంగళ్లు, మెయిన్‌రోడ్డు, మున్సిపల్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. నాయకులు సందాడి శ్రీనుబాబు, ముత్తాబత్తుల శ్రీను, కడిమి చిన్నబాబు, కాకిలేటి రవీంద్ర, ఈతకోట రవి నాని, వారా అభినాష్, జనుపల్లి శివాజీ, జోసెఫ్ పాల్గొన్నారు.


చక్రాయపేట: బయమ్మగారిపల్లెలో ప్రచారంలో కొండారెడ్డి, రాహుల్ రెడ్డి

సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ పాలన

వేంపల్లె: సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగిందని నేతలు యువరాజ్‌రెడ్డి, ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందిపల్లి, కుమ్మరాంపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ మారం సులోచనమ్మ, ఏపీఎస్ఆర్డీ కోఆర్డినేటర్ మారం శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బయపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

పులివెందుల టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే మళ్లీ ఆయన్ను సీఎంగా చేస్తాయని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, వైస్ చైర్మెన్ హాఫీజ్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలిసి గాయత్రినగర్‌కాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ పట్టణంలోని పెద్దకొండప్ప కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ ఇన్‌ఛార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు శ్యామలాదేవి, కోడిరమణ, రంగనాయకులు, అంకాలమ్మ ఆలయ చైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్సీపీ జిల్లాయువజన ప్రధాన కార్యదర్శి సాతుపాటి రాజేష్, మహిళావిభాగం కార్యదర్శి రాజేశ్వరి, వైఎస్సార్ ట్రస్ట్ వీరారెడ్డి, నాయకులు, బాలఅశ్వర్థరెడ్డి, మధు పాల్గొన్నారు.



పులివెందుల రూరల్: ప్రచారంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న శెట్టిబత్తుల రాజాబాబు

పేదల సంక్షేమమే జగన్ ధ్యేయం

వేముల: రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ప్రముఖ వైద్యులు డా.ఇసి. దినేష్‌రెడ్డి, డా.వై సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోనినల్లచెరువుపల్లె గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జ్ నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, చిన్నిరెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, ఐటి లక్ష్మిరెడ్డి, కొర్రా నారాయణరెడ్డి, కొర్రా లక్ష్మిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డి, విశ్వనాథరెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

కేసులకు భయపడే మోదీతో బాబు దోస్తీ

చక్రాయపేట: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై ఉన్న కేసులకు భయపడే మోదీ తో దోస్తీ చేసి పొత్తు పెట్టుకున్నాడని శాసనమండలి మాజీ డిప్యూటి చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రాత్రి మండలంలోని కుప్పం గ్రామం బురుజుపల్లెలో తనయులు రోహన్ నాగిరెడ్డి,తుషార్ నాగిరెడ్డిలతో పాటు మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి తనయుడు రాహుల్ రెడ్డితో కలసి రోడ్ షో నిర్వహించారు. సర్పంచ్ గంగయ్య,ఈశ్వరరెడ్డి,యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి,కృష్ణారెడ్డి,ఉత్తమారెడ్డి,రమణారెడ్డి, మోహన్‌రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,సభాపతి నాయుడు,శేషారెడి పాల్గొన్నారు.


రోడ్‌షోలో మాట్లాడుతున్న సతీష్ కుమార్ రెడ్డి